విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 14, మే 2025

విద్యుత్ టవర్ల బాధిత రైతుల గోడు వినండి

- పరిహారం పెంచాలని డిమాండ్
- న్యాయం చేయకుంటే పోరాటం
- సీపీఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: విద్యుత్ టవర్ల ఏర్పాటుతో భారీగా నష్టపోతున్న రైతన్నలకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగ నాయుడు తెలిపారు. మండలంలోని నందిపాడు గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న పవర్ గ్రిడ్ విద్యుత్ స్టేషన్ సంబంధించిన విద్యుత్ టవర్ల, లైన్ లను సాగు పొలాల మీదుగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో నందిపాడు, తిమ్మ నాయుని పేట సమీపాలలోని ఇంటి నిర్మాణ స్థలాలకు పనికొచ్చే విలువైన భూములపై వెళు తుండడంతో పలువురు రైతులు ఆవేదన చెందుతున్నారు.బాధిత రైతుల విజ్ఞప్తి మేరకు సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనా యుడు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, సహాయ కార్యదర్శి భాస్కర్, సభ్యులు సుబ్బారెడ్డి, మండల రైతు సంఘం నాయకులు పుల్లయ్య తదితరులు తిమ్మానాయుని పేట కూడలి వద్ద ఇంటి స్థలాలకు ఉపయోగపడే భూముల వద్ద ఏర్పాటు చేస్తున్న విద్యుత్ టవర్ల ను పరిశీలించారు. రైతులు రాఘవరెడ్డి తదిత రుల నుండి టవర్ల ఏర్పాటుతో ఎదురుకానున్న సమస్యలు, ఆర్థికంగా నష్టపోతున్న విషయాలను వారు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ విద్యుత్ టవర్ల ఏర్పాటుతో విలువైన భూములను రైతులు కోల్పోతు న్నారని దానికి తగ్గట్టుగా పరిహారం ప్రభుత్వం అందించడం లేదన్నారు. విద్యుత్ టవర్ ఏర్పడుతో ఏడు సెంట్ల భూమిని రైతును కోల్పోతున్నాడని ప్రభుత్వం వారికి రు45 వేల మాత్రమే పరిహారం ఇస్తున్నదని తెలిపారు. ఇది రైతుకు ఏ మాత్రం సరిపోదని పరిహారం పెంచాలని డిమాండ్ చేశారు. విద్యుత్ తీగలతో అదనంగా అదే భూమిలో దాదాపు 20 సెంట్ల వరకు కోల్పోయే అవకాశం ఉందన్నారు. తిమ్మ నాయునిపేట కూడలి సమీపంలో విద్యుత్ తీగలు, టవర్లు ఏర్పాటు చేస్తున్న భూములధర ఒక సెంటు భూమి రూ.లక్ష పలుకుతున్నదని, దీంతో చుట్టుపక్కల రైతులు భారీగా నష్టపోతున్నారని తెలిపారు. విద్యుత్ టవర్లు ఏర్పాటు చేసే ఒక సెంటు భూమికి కనీసం రెండు లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని, లేదంటే రైతుల తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు. నాలుగు రోడ్ల కూడలి ఉండడంతో ఇప్పటికే అక్కడ ఒక చిన్న గ్రామంగా ఉండి చాలామంది ఇండ్ల నిర్మాణం చేసుకొని దశాబ్దాలుగా జీవనం సాగిస్తున్నారని, అక్కడే ఒక ప్రైవేట్ పాఠశాల కూడా ఉన్నదని, కూడలి చుట్టు వెంచర్లు వేయడంతో ఇండ్ల నిర్మాణం కోసం ఇంటి స్థలాలను కొనుగోలు చేశారని తెలిపారు. విద్యుత్ టవర్లు లైన్లో వేస్తే ఎవరు స్థలాలను కొనుగోలు చేయరని రైతులు కూడా భారీగా నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు. నష్టపోతున్న బాధిత రైతులకు భారీగా పరిహారం పెంచి ఇవ్వాలన్నారు.

డ్రోన్ టెక్నాలజీతో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాలం డ్రోన్ టెక్నాలజీతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో వ్యవసాయంలో కిసాన్ డ్రోన్స్ వినియోగంపై గ్రూప్ కన్వీనర్, కో-కన్వీనర్, అధికారులు, ఎఫ్పిఓలకు నిర్వహిం చిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ఎల్డిఎం రవీందర్ కుమార్, ఆర్ఎఆర్ఎస్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.రామకృష్ణారావు, నాబార్డు డిజిఎం, డ్రోన్ నిర్వాహకులు చైతన్య, రైతులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ కిసాన్ డ్రోన్స్ సాంకేతికత వినియోగం ద్వారా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుక రావడంతో పాటు రైతులకు మెరుగైన ఉపాధి అవకాశాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రైతు గ్రూపులకు డ్రోన్స్ ఇవ్వడం జరిగిందని జిల్లాలో ఇప్పటి వరకు 40 డ్రోన్స్ వరకు వినియోగించడం జరుగుతోందన్నారు. రానున్న రోజుల్లో ఇంకా అధునాత సాంకేతికత రావడం జరుగుతుందని వాటిని రైతులు అందిపుచ్చుకోవాలన్నారు. డ్రోగో కృషి 3ప్రో అనే డ్రోన్ సుమారు 9.8 లక్షల వరకు ఖర్చు అవుతుందని అందులో 80 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని, ఈ డ్రోన్‌లో ఆటోమేటిక్, మాన్యువల్ పద్ధతి ద్వారా వినియో గించే అవకాశం ఉంటుందన్నారు.

కామ్రేడ్ నక్కి రామన్న 35వ వర్ధంతిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జిల్లాలోని డోన్ ప్రాంత ప్రజా ఉద్యమాల నాయకుడు, భూ పోరాటాల యోధుడు అమరజీవి కామ్రేడ్ నక్కి రామన్న 35వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 15వ తేదీ జిల్లాలోని అన్ని పట్టణ, మండల కేంద్రాలలో నివాళులర్పించి ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ఓ ప్రకటనలో సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా డోన్ మండల కటారు కొండ గ్రామం నుండి భూ పోరాటాల ద్వారా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ డోన్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో పార్టీ ప్రజా సంఘాల నిర్మాణం చేపడుతూ పేద ప్రజలకు అండగా ఆ ప్రాంతంలో ఉన్న ఫ్యాక్షనిజాన్ని ప్రజా ఉద్యమాల ద్వారా నిర్మలిస్తూ ప్రజా సమస్యలను ముందుకు తీసుకొని పోయేవారని, ఆయన ఆశయాలకు నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు పోయే విధంగా నక్కి రామన్న 35 వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు పిలుపు నిచ్చారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-అవుకు: అవుకు మెట్టుపల్లి గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో అవుకు పట్టణానికి చెందిన ముడావత్ రసూల్ నాయక్ (61) మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు అవుకు పట్టణానికి చెందిన ముడావత్ రసూల్ నాయక్ మెట్టుపల్లి టన్నెల్ నిర్మాణ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. మంగళవారం ఉదయం ద్విచక్ర వాహనంపై పనికి బయలుదేరగా రామవరం నుండి మొక్కజొన్న లోడుతో వస్తున్న లారీ మెట్టుపల్లి అవుకు గ్రామాల మధ్య మోరీ వద్దకు రాగానే ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో ముడావత్తు రసూల్ నాయక్ అక్కడికక్కడే మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తము మృతదేహాన్ని అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య లక్ష్మీదేవి బాయ్, ఇద్దరు కుమార్తెలు ఓ కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గాలి, వాన బీభత్సం

విశాలాంధ్ర - బనగానపల్లె: మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో బనగానపల్లె పట్టణం, మండల వ్యాప్తంగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. కలాలల్లో మొక్కజొన్న, మిరప ఆరబోసిన రైతులకు మామిడి రైతులకు, తీవ్ర నష్టం వాట ల్లింది. వేసవిలో ఎండలతో తీవ్ర ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న జనా లకు భారీగా వర్షం పడడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.

కిషోర బాలికలు చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర - పాములపాడు : కిశోర బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ లలితా ప్రభావతి తెలిపారు. మంగళవారం మండలంలోని చెలిమిళ్ళ, లింగాల గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలలో 18 ఏళ్లలోపు బాలికలకు బాలికల హక్కుల గురించి చట్టాలపై అవగాహన కల్పించారు. బాలికలకు జీవించే హక్కు, సంరక్షణ హక్కు, నిర్ణయాల్లో భాగస్వామ్యం వహించే హక్కు, వికాసం చెందే హక్కు కలిగి ఉన్నారని అన్నారు. అంతేకాక మైనర్ బాలికలపై లైంగిక దాడులు లైంగిక ఒత్తిళ్లు ఉన్నట్లయితే రక్షణ చట్టంగా పోక్సో చట్టం ఉందన్నారు. ఫోక్సో మహిళలకు రక్షణ కవచం లాంటిది అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ అరుణ, అంగన్వాడి టీచర్లు జ్యోతి, కుమారి, వెంకటేశ్వరమ్మ, తులసమ్మ, రమాదేవి పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దుచేసి కనీస వేతనం రూ.26వేలు, 8 గంటల పని విధానం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని తదితర సమస్యలపై ఈనెల 20 తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు, ఐఎఫ్‌టియు నాయ కులు చౌడప్ప పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని నిశాంతి భవనంలో మంగళవారం కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఏఐటియుసి నాయ కులు ఓబులేసు, సిఐటియు నాయకులు లక్ష్మణ్ ఐ ఎఫ్ టి యు నాయకులు చౌడప్ప అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్దేశించి సుంకయ్య, నాగరాజు, చౌడప్పలు మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని, అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని మాయమాటలు చెప్పారన్నారు. కార్మికులకు వ్యతిరేక మైన కార్పొరేట్ పెట్టుబడుదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొని వచ్చి కనీస వేతనం అడగకుండా సంఘం పెట్టుకోవడానికి వీలు లేకుండా ఎనిమిది గంటల పని విధానాన్ని తుంగలో తొక్కి రోజుకు 14 గంటలు పని చేసే చట్టాలు తీసుకొని రావడం కార్మిక ఉనికికే ప్రమాదకరమన్నారు. కార్పొ ఒట్ సంస్థలకు, పెట్టుబడి దారులకు అనుకూ లంగా పాలన చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతి ఒకంగా ఈనెల 20వ తేదీన కార్మిక శక్తిని చూపించాలని ఈ విధానాలను ఎండగట్టాలని పిలుపు నిచ్చారు. గ్రామీణ ప్రాంతంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను కల్పించలని ఈనెల 20 తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కష్టపడి పని చేసే చెమటోడ్చిన కార్మికులందరూ కార్మిక ఉద్యోగ ద్రోహి నరేంద్ర మోడీ, చంద్రబాబు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కదం తొక్కి కార్మికుల ఎర్రజెండా సత్తా చూపాలని పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, భూమన శ్రీనివాసులు, ఆర్టీసీ ఎంప్లా యిస్ యూనియన్ నాయకుడు రాయుడు, ఎస్టియు టీచర్ సంఘ నాయకులు మౌలాలి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శివ రాముడు, మస్తాన్, ప్రతాప్, మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుశీలమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు వేదవతి, అధ్యక్ష కార్యదర్శులు గౌస్, లక్ష్మణ్, ఎల్ఐసి ఇన్సూరెన్స్ నాయకులు సెక్యూరిటీ గార్డ్స్ తదితర కార్మిక సంఘాల అనుబంధం నాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషులుగా నిలబెడతాం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: రాష్ట్రంలో అధికా రంలో ఉన్న కూటమి ప్రభు త్వం చేస్తున్న దౌర్జన్యకాండ, అవినీతి, మోసం, దుర్మార్గపు చర్యలు రాష్ట్ర ప్రజలు గమని స్తున్నారని వారి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్సీ ఇసాక్ బాష అన్నారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషులుగా నిలబెడతామని ఎమ్మెల్సీ అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాకా బాష మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపుగా సంవత్సర కాలం అయ్యిందని, అయితే వారు ప్రజలకిచ్చిన వాగ్దానాలను, హామీలను, సూపర్ సిక్స్ పథకాలను ప్రక్కకు పెట్టి దౌర్జన్యాలు, దుర్మార్గాలకు తెరతీశారని, రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని కూటమి ప్రభుత్వ విధానాలను తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్ల వ్యాపారం చేస్తున్న యజమానికి జరిమానా

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు ద్వారా వ్యాపారం చేస్తున్న గోల్డెన్ బేకరీ స్వీట్ షాప్ యజమానికి గ్రామపంచాయతీ ఈవో, డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్ రెడ్డి రూ.5 వేల జరిమానా విధించారు. మంగళ వారం నాడు పట్టణం లోని అంగళ్లను డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం ఉందని ప్రతి ఒక్క దుకాణం దారుడు తప్పక ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలన్నారు.

అక్రమ లేఅవుట్లపై అధికారులు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా : కర్నూలు నుండి ఆత్మకూరు వరకు నేషనల్ హైవే జాతీయ రహదారి ఏర్పడటం తో భూ కబ్జా దారులు రోడ్డుకి ఇరు వైపులా అనుమతులు లేకుండా అక్రమ లేఔట్లు వేసి ప్లాట్లు తో క్రయ విక్రయాలు చేస్తున్నారని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా నాయకులు రమేష్ బాబు డిమాండ్ చేశాడు. మంగళవారం మండలంలో అక్రమ వెంచర్లు వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్ వినతి పత్రంఅందించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులుచె రమేష్ బాబు మాట్లాడుతూ. జూపాడు బంగ్లా మండలంలో రహదారికి ఇరువైపులా వేసిన అక్రమ వ్యక్తులను తొలగించాలని అక్రమ వెంచర్లు వేసిన వారిపై కేరళ కేసులు నమోదు చేయాలని వారన్నారు. ముఖ్యంగా మల్లం తరిగొప్పుల తంగడంచ గ్రామాలలో వేసిన అక్రమ వ్యక్తులను తొలగించాలని వారు ఆయనన్నారు. పట్టించుకోవాల్సిన రెవెన్యూ, పంచాయతీ, అధికారులు నిమ్మకు నిరీతినట్లు వ్యవహరిస్తున్నారని తక్షణమే రోడ్డు ఇరువైపులా వేసిన అక్రమ వెంచర్లను తొలగించాలని వారిపై క్రిమినల్ కేసు లు నమోదు చేయాలన్నారు. మండలంలో ఎవరైనా చట్టప్రకారం లేఅవుట్లు వేసే ముందర పంచాయతీ, రెవెన్యూ, అధికారుల అనుమతి తీసుకోవాలని నిర్ణీత రేటుకు క్రయ విక్రయాలు జరపాలన్నారు.కానీ అలా కాకుండా జాతీయ రహదారిని అదునుగా భావించి సెంటు ఐదు లక్షల మేరకు క్రయవిక్రయాలు జరుగుతున్నాయని అక్కడ కనీస అనుమతులు కూడా లేవన్నారు. పంచాయతీరాజ్ చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు. రియల్ ఎస్టేట్ దందాతో ప్లాట్లను విక్రయించి సొమ్ము చేసుకుంటూ వినియోగదారులకు అన్యాయం చేస్తున్నారన్నారు.కనీసం సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వకుండా లేఅవుట్లు వేసి విక్రయాలు చేస్తున్నారని వారన్నారు. తక్షణమే నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లేఔట్లు వేస్తున్న భూకబ్జాదారులపై కూడ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొని లేఅవుట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సీపీఐ నాయకులు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వెలుగోడు: మండలం అబ్దుల్లాపురం గ్రామంలో మంగళవారం జరిగిన నల్లకాలువ హరినాథ్ రెడ్డి కుమార్తె వివాహో రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు శేషిరెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అంచనాల కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : విజయవాడ నగరంలో మంగళవారం రాష్ట్రస్థాయి అంచనాల కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ చైర్మన్ వేగుల జోగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే, అంచనాల కమిటీ సభ్యురాలు భూమా అఖిలప్రియ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పలు ప్రణాళికలు, అంచనాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆర్థిక అంశాలతో పాటు, బడ్జెట్ తదితర అంశాలను ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్, సభ్యులు చర్చించారు. ఎమ్మెల్యే అఖిలప్రియ కూడా పలు కీలక అంశాలను ఈ కమిటీలో చర్చించారు.

18న దస్తగిరి స్వామి ఉరుసు

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని కట్టమీది దస్తగిరిస్వామి ఉరుసు ఈనెల 17, 18 తేదీల్లో నిర్వహిం చనున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 17న మౌలాలి ఇంటి నుంచి గంధమును ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకెళ్లి ఫాతెహాలు సమర్పిస్తా మన్నారు. 17న ఉరుసు ఉంటుందన్నారు. ఒంటెద్దుల బండపందెం ఏర్పాటు చేశామన్నారు. 18న ఆరువళ్ల ఎద్దుల బండలాగుడు పోటీలు ఏర్పాటు చేశామన్నారు. పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందజేస్తామన్నారు. ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

గొడిగనూరులో క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర - చాగలమర్రి : గొడిగనూరులో యువత ఆధ్వర్యంలో ఈ నెల18 నుండి నియోజకవర్గస్థాయి సూపర్ క్రికెట్ పోటీలను నిర్వ హించనున్నట్లు ఆర్గనైజర్లు సుబ్బరాయుడు, గణేష్, చైతన్య మంగ ళవారం తెలిపారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.30 వేలు, రెండో బహుమతి రూ.20 వేలు, మూడో బహుమతి రూ.10 వేలు నగదును దాతలు అందజేస్తారన్నారు. 17న క్రీడాకారులు రూ.వెయ్యి ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

ఆరోగ్య కేంద్రానికి డాక్టర్ నియామకం

విశాలాంధ్ర - రుద్రవరం: ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టర్‌గా ఉన్నతాధికారులు శ్రీజా రెడ్డిని నియ మించారు. గత రెండు నెలల కిందట ఇక్కడ డాక్టర్‌గా విధులు నిర్వ హిస్తున్న గాయత్రి ఉన్నత చదువుల నిమిత్తం వెళ్లారు. దీంతో ఇక్కడే విధులు నిర్వహిస్తున్న మరో డాక్టర్ అమర్నాథ్ రెడ్డి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి, ఆరోగ్య కేంద్రాలకు నూతన డాక్టర్ల నియామకం చేపట్టారు. ఇందులో భాగంగా డాక్టర్ శ్రీజా రెడ్డిని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో బాధ్యతలు చేపట్టారు.

ఘనంగా పారువేట మహోత్సవం

విశాలాంధ్ర - మిదుతూరుః స్థానిక శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మో త్సవాలను పురస్కరించుకొని మంగళవారం పారువేట మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం వేద పండితులు సుబ్ర హ్మణ్యం శర్మ, ఆలయ పురోహితులు వెంకట్రామయ్య ఆధ్వర్యంలో ఆలయంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తుల వద్ద తీర్థావళి, పూర్ణా హుతి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రంశ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఉత్సవమూర్తిని ప్రత్యేక పూజాధికములు నిర్వహించిన అనంతరం అశ్వవాహనంపై ఆశీనులను చేసి ఆలయ ప్రాంగణం నుండి గ్రామ శివారులో ఉన్న పారువేట మండపం వద్దకు మేళతా ళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. పారువేట మండపం వద్ద సాంప్ర దాయబద్ధంగా నిర్వహించి అనంతరం స్వామి వారిని గజవాహనంపై ఆశీనులను చేసి మేళ తాళాలతో గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ ఈవో వెంకటరమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ భూమా కృష్ణమోహన్, గ్రామ పెద్దలు కాతా రామచంద్రారెడ్డి, శ్రీనాథరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవం

విశాలాంధ్ర - గడివేముల : మండల కేంద్రంలో మంగళవారం నాడు ఘనంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవం నిర్వహించారు. గత మూడు రోజుల నుండి లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా మూడవ రోజు అయిన మంగళవారం నాడు రథోత్సవాన్ని ఘనంగా అశేష జనవాహిని మధ్య రథోత్సవం నిర్వహించారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొని రథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి రామలింగేశ్వర రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ నాగప్రసాద్, తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో వాసుదేవ గుప్తా, మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, దేశం నరేంద్రరెడ్డిమండలంలోని టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బాలల హక్కులు, చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర - చాగలమర్రి: కిశోరి వికాసం వేసవి ప్రత్యేక శిక్షణలో భాగంగా చాగలమర్రి 2, 3, 5 సచివాలయాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. జిల్లా డీసీపీవో స్వప్నప్రియదర్శిని ఆధ్వర్యంలో బాల, బాలురకు వారి హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, వారి హక్కులపై అవగాహన కల్పించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

SHORT TENDER NOTICE
DHONE MUNICIPALITY
EXPRESSION OF INTREST (EOI)

Tender Notification No. 21/DHN/ENGG/E1/2024-25 Dt:13.05.2025

Sealed Expression of Interest (EOI)is invited from the experienced firms/organizations/academic institution for 3rd party quality control assurance for development works i.e., Roads, Drains, Water supply, Sanitary Work & Electrical works etc., for the financial year 2025-2026 in Dhone Municipality Short Tenders are invited from 14.05.2025 (11.00 AM) to 20.05.2025 (4.30 PM).
Cost of tender schedule Rs. 10,000.00/ in shape of DD in favour of Commissioner Dhone Municipality and Rs. 625/-in favour of Commercial Tax Officer, Kurnool

ELIGIBILITY CONDITIONS
1. The selection of the bidder based on previous experience, lab facilities and experience of technical persons and offered rate.
2. The consultancy firms for Quality Assurance should have minimum of 5 years previous experience in similar assignment. The experience certificate issued by the competent authority either from State Governments / Semi Government/ Public Sector under taken/ Government of India should be produced along with bid for verification
3.The Firm should have rendered TPOTS Service for similar nature of works for the value of Rs. 10.00 lakhs in any one financial year for the last 5 years.
4. A Valid ISO 9001 certificate as consultancy services provider from Government approved/ Registered firm/Any Engineering college can apply
5. The Consultancy firm should be in existence at least for the last 05(Five) years in the field of consultancy for Civil Works.
6.The firm shall have owned or tied up with any laboratory that has accreditation by National Accreditation Board for Testing and Calibration Laboratories (NABL).
7. The Consultancy firm shall have valid GST registration
8. The Firm/Company should have full-filled establishment Lab setup in Nandyal or Kurnool District or should be able to setup the same in Dhone after award of contract within span of 30 days
9. The Consultant shall be able to appoint one Manager with BE(CIVIL) with 5 years' experience as QC Engineer and two Assistant Mangers with BE(Civil) with 2 years' Experience as QC Engineers and details to be submitted.
10. The bidder shall submit list of lab equipment available in the laboratory
11. The bidder shall have an own fully equipped Quality analysis Laboratory and mobile Laboratory for Quality assurance of Civil. Electrical & Mechanical works to be carried out by Corporation.
12. The tenderer must produce PAN, GST Nos.
13. The consultancy charges will be paid to the bidder on work done value of the work at quoted percentage by bidder.
All documents should be submitted at dhone Municipality along with Tender Schedule and other details can be had from the Engineering Section of Dhone Municipality, Dhone.
Commissioner Dhone Municipality reserves the right to cancel, reject or post pone or fix up special conditions for all the bids without assigning any reasons thereof.
Email.ID for Clarifications / Communications: mcdhone@CDMA.gov.in
Contact No's: 9949588370, 9949588372.

Municipal Commissioner,
Dhone Municipality.

కుంటను తలపిస్తున్న జాతీయ రహదారి

- మోస్తరు వర్షానికి రోడ్డుపై నిలిచిన మోకాల్లోతు నీరు
- వాహనదారుల తీవ్ర ఇక్కట్లు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండల కేంద్రంలో ఎస్బిఐకి ఎదురుగా 544డి జాతీయ రహదారి మరోసారి కుంటను తలపిస్తున్నది. మోస్తారు వర్షానికే జాతీయ రహదారి జలమయమై మోకాలు లోతు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. రహదారి కనపడక పలువురు ద్విచక్ర వాహన దారులు నీటిలో పడి ప్రమాదానికి గురవుతు న్నారు. మూడు వారాల్లో నాలుగు సార్లు మండల కేంద్రంలో కురిసిన మోస్తా రు వర్షానికి జాతీయ రహదారి కుంటను తలపిస్తున్న అధి కారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఎగువన పడిన వర్షపు నీరంతా రహదారివెంట దిగువకు ప్రవహించి ఎస్బిఐకి ఎదురుగా రహదారిపై నిలిచి పోతున్నది. రహదారికి ఒకవైపు పోలీస్ క్వార్టర్స్ గోడ, మరోవైపు ఎత్తు సిమెంట్ కాలువ ఉండడంతో నీరు వెళ్లే దారి లేక నిలిచిపోతున్నది. భారీ వాహనాలునీటిలోనే ఇరువైపుల రాకపోకలు సాగిస్తున్న, నీటిలో దిగలేక ద్విచక్ర వాహనదారులు మాత్రం ఒకవైపు మాత్రమే రాకపోకలు సాగిస్తూ అష్ట కష్టాలు పడుతున్నారు. జాతీయ రహదారిని జిల్లా సరిహద్దులోని అంకిరెడ్డిపల్లి నుండి బనగానపల్లె వరకు గుంతల రహితంగా తీర్చిదిద్దినప్పటికీ మండల కేంద్రంలో మాత్రం కుంటను తలపిస్తుండడంతో వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని జాతీయ రహదారిపై వర్షపు నీరు నిలవకుండా చూడాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారిస్తాం

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు మండలంలో ప్రజలు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సర్పంచులకు, ఆర్.డబ్ల్యూఎస్ అధికారులకు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి సూచనలు ఇచ్చారు. వెలుగోడు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ లాలం రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశములో పలువురు ఎంపీటీసీలు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఆర్టీసీ బస్టాండ్ నందు గుంతలలో నీరు నిలిచి ప్రజలకు ఇబ్బందిగా తయారైందని బస్టాండ్ ను అభివృద్ధి చేయాలని, కుళాయిల వద్ద నీటి వృధాను అరికట్టాలని సెక్రెటరీలను కోరారు. ప్రధాన సెంటర్లలో ప్రజలను వేడి నుంచి కాపాడటానికి గ్రీన్ చలువ పందిళ్లను వేయాలని, వెలుగోడు పట్టణంలో కొన్ని వీధుల యందు కరెంటు స్తంభాలు, కేబుల్ వైర్లు ఏర్పాటు చేయాలని ఎంపిటిసి నసరుద్దీన్ కోరారు. అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను ప్రజలు త్వరగా పూర్తి చేసుకోవాలని గృహ నిర్మాణ శాఖ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు గౌడ్, వెలుగు సీసీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇలియాస్, మిగతా మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 14, మే 2025

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో తాగునీటి సరఫరా అంశంపై ఆర్డీవోలు, ఎంపిడిఓలు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు,మున్సిపల్ కమిషనర్లు, ఈవోఆర్డీలు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటికి సంబంధించి ఇది కీలకమైన సమయం అని, జూలై మాసం వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి, జిల్లాలో ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుని, పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పత్రికల్లో తాగునీటి సమస్యలకు సంబంధించి వచ్చే కథనాలపై వెంటనే స్పందించి, వాటిని పరిష్కరించి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజు ఆర్డీవోలు, ఎంపిడిఓలు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు, ఈవో పీఆర్డీ లు సమీక్ష చేసుకోవాలన్నారు. రక్షిత మంచినీటి పథకాలు, ట్యాంకులు, ఫిల్టర్లు, పంపిణీ వ్యవస్థ సరిగా ఉందో లేదో చూసుకోవాలన్నారు. పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ నిధులను వినియోగించుకుని అవసరమైన వాటికి వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. ఇంకా నిధులు అవసరం అయితే ప్రభుత్వానికి రాయాలని అధికారులకు సూచించారు. కోడ్ ఆలూరు, ఆస్పరి, తుగ్గలి, మంత్రాలయం, గోనెగండ్ల, కౌతాళం, ఎమ్మిగనూరు, నందవరం, కోసిగి, హొళగుంద తదితర మండలాల్లో తాగునీటి ఇబ్బందులపై వచ్చిన కథనాల గురించి అధికారులతో ఆరా తీశారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులను పరిష్కరించారా అని ఎంపిడిఓలు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లను ప్రశ్నించారు. ఆయా మండలాల్లో తీసుకున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్, ఆర్డీవోలతో మాట్లాడుతూ ఆయా డివిజన్‌లలో నీటి సమస్యలపై ప్రతి రోజు సంబంధిత అధికారులతో సమీక్ష చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వార్తా కథనాలు, కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చే ఫోన్ కాల్స్ పై వెంటనే స్పందించి అధికారులను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన చోట నీటిని ట్రాన్స్పోర్టేషన్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ నాగేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర - కర్నూలు : అర్హులైన పేదలందరికి ఇంటిపట్టాలు ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బీఆర్ అంబేద్కర్ కాలనీ, చదువుల రామయ్య కాలనీ శాఖ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల చెక్ పోస్ట్ రోడ్డులోని జెపి మార్బుల్స్ నుండి మారుతి మెగాసిటీ మీదుగా బయలుదేరి బీఆర్ అంబేద్కర్ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు. సీపీఐ పతాకాన్ని జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప ఆవిష్కరించారు. ఈ శాఖ మహాసభలకు అధ్యక్ష వర్గంగా నగర పార్టీ కార్యవర్గ సభ్యులు బీసన్న అంబేద్కర్ కాలనీ శాఖ కార్యదర్శి రాజేష్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ మహాసభ నుద్దేశించి ఎస్.మునెప్ప, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథంలు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ కాలనీ దాదాపు 15 సంవత్సరాల నుండి కాపురాలు ఉంటున్నారన్నారు. వారికి ఇప్పటిదాకా ఎలాంటి హక్కులు లేకుండా కొట్టాలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని అలాంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పట్టాలు మంజూరు చేయాలన్నారు. కాలనీలో రోడ్లు ,మురికి కాలువలు, మంచినీటి కొళాయి, వీధిలైట్లు ఏర్పాటు చేయాలన్నారు. సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నగరం లోని ఇంటి స్థలం లేని ప్రతి పేదోడికి రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రుణంగా రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. ఇసుక, సిమెంటు, స్టీలు, ఫ్రీగా సరఫరా చేయాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదోడికి ఎలాంటి షరతులు లేకుండా ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి సి.మహేష్, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, నల్లన్న, వెంకటేష్, భద్రకుమార్, సోమన్న, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసులు, ఏఐటియుసి నగర డిప్యూటీ కార్యదర్శి అంజి, హెూటల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పురుషోత్తం, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామచంద్ర, మహిళా సమాఖ్య నాయకులు నాగేశమ్మ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక : మహాసభల అనంతరం శాఖ కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చదువుల రామయ్య కాలనీ శాఖ కార్యదర్శిగా ఎంబీసన్న, కమిటీ మెంబర్స్‌గా 15 మందిని ఎన్నుకోవడం జరిగినది. బీఆర్ అంబేద్కర్ కాలనీ శాఖ కార్యదర్శిగా రాజేష్ ను కమిటీ మెంబర్స్‌గా 9 మందిని ఎన్నుకున్నారు.

పిడుగుపడి యువకుడు మృతి

విశాలాంధ్ర - ఆదోని క్రైం: వాతావరణంలో అకాల మార్పు వల్ల ఆదోని మండలం నాగనాతహళ్లి పొలాల్లో పిడుగు పడి యువకుడు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వివరాల్లోకెళితే ఆస్పరి మండలం ములుగుందం గ్రామానికి చెందిన శంకర్ బంద గోవిందు (35) గొర్రెల కాపరిగా ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదోని మండలం నాగనాథహళ్లిలో మృతి చెందడం జరిగింది. గొర్రెల కాపరిగా పనిచేస్తూ పొలంలో ఉన్నప్పుడు పిడుగు పడడంతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

అమర జవాన్ మురళి నాయక్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర - ఆస్పరి : మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్లో ఉగ్రదాడిలో అమరులైన ఆర్మీ జవాన్ మురళి నాయక్ కు జనసేన పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు సోమశేఖర్ ఆధ్వర్యంలో అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం దేశ సరిహద్దులో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ మురళి నాయక్ వంటి వీర సిపాయిలు దేశం గర్వించదగిన వారని, దేశ రక్షణలో తమ ప్రాణాలను అర్పించడం గొప్ప త్యాగమన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ జవాన్ కుటుంబానికి అండగా నిలుస్తుందన్నారు. మురళీ నాయక్ త్యాగం యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు తెవుల వీరేష్, జగన్నాథం, మండల నాయకులు మహాదేవ, జనసైనికులు మహేష్, అంజి, శేఖర్, బోయ హనుమంతు, మునిశ్వామి, బోయ తిమ్మప్ప, బోయ మహేంద్ర పాల్గొన్నారు.

అసత్య ప్రచారాన్ని మానుకోవాలి : టీడీపీ

విశాలాంధ్ర - నందవరం: ఎన్టీఆర్ ఆరోగ్య ఆసరా ఆగిపోయిందని, వైసీపీ నాయకులు అసత్య ప్రచారాన్ని మానుకోవాలని టీడీపీ సీనియర్ నాయకులు, మండల క్లస్టర్ ఇంచార్జ్ కాశీంవలి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 ఏళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వము జననీ సురక్ష యోజన పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, ప్రసవం తర్వాత తల్లికి రూ.5 వేల అందించడం జరుగుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో వైఎస్సార్ సురక్ష అని, మళ్లీ కూటమి ఎన్టీఆర్ ఆరోగ్య ఆసరా అని పథకాన్ని ప్రారంభించి, డెరెక్ట్ అకౌంట్ ట్రాన్స్ఫర్ ద్వారా మహిళల అకౌంట్లకు రూ.5 వేలు అందిస్తుందన్నారు. ఇది తెలుసుకోకుండా వైసీపీ నాయకులు పథకం ఆగిపోయిందని అసత్య ఆరోపణ చేయడం సిగ్గు చేటన్నారు. ఎమ్మిగనూరులో నూతనంగా ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి వంద పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయించి, క్రిటికల్ కేర్ సెంటర్ ఏర్పాటు చేయటకు మంత్రి సత్య కుమారును కలవడం కూడా జరిగిందన్నారు. జనసేన మండల అధ్యక్షులు యల్లప్ప, టిడిపి సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, షరీఫ్, రెహమాన్, సత్య రెడ్డి, రాముడు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగర ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను త్వరితగతిన పరిష్క రించేందుకు నిరంతర కృషి చేస్తున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. మంగళవారం ఆయన అశోక్ నగర్, ఆనంద్ థియేటర్ సమీపంలోని శ్రీ బసవ సర్కిల్, గడియారం ఆసుపత్రి, అమీర్ హైదర్ నగర్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. హంద్రీ నదిలో జరుగుతున్న ముళ్ళ పొదల తొలగింపు పనులను కమిషనర్ పరిశీలించారు. ఆనంద్ థియేటర్ సమీపంలో కిసాన్ ఘాట్ వెళ్ళు మార్గాన కూడలి ఏర్పాటుకు, గడియారం ఆసుపత్రి ఆధునికీకరణ పనులను చేపట్టడానికి ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అక్కడే జరుగు తున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే అమీర్ హైదర్ నగర్ కాలనీలో రహదారుల నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రాజ్‌విహార్ సమీపంలో హంద్రీ నదిలో జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులను వేగవంతం చేయా లని కమిషనర్ సూచించారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ గంగాధర్, పారిశుద్ధ్య తనిఖీదారులు వలి, మునిస్వామి, లోకేష్, షాకీర్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను తనిఖీ చేసిన అధికారులు

విశాలాంధ్ర - పెద్ద కడబూరు: మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో మూడు వర్క్ సైట్లను జిల్లా ఉపాధి హామీ పథకం సంచాలకులు వెంకట రమణయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండు ఫారం పాండ్ పనులు, కెనాల్ పనులు పరిశీలించారు. అనంతరం కూలీలతో మాట్లాడారు. ఫారం పాండ్ పని ప్రతి చిన్న, సన్నకారు రైతులందరూ చేయించుకోవాలని సూచించారు. హార్టికల్చర్ ద్వారా రైతులు లబ్ధి పొందాలని కూలీలకు అవగాహన కల్పించారు. కూలీలకు పని ప్రదేశంలో వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి లోకేశ్వర్, ప్లాంటేషన్ మేనేజర్ నందకిశోర్, ఏపీవో చంద్రశేఖర్, ఈసి ఖాదర్ బాష, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ స్థాయి బండలాగుడు పోటీలు



విశాలాంధ్ర - ఓర్వకల్లు: మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో ఏటీఎం చర్చి ప్రతిష్ట సందర్భంగా మంగళవారం జాతీయ స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు దాదాపుగా 14 జతలు పాల్గొన్నాయి. ఈ పోటీలను చర్చి పాస్టర్ ప్రసాద్ ప్రారంభించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన బండలాగుడు పోటీలలో గెలుపొందిన ఎద్దుల జత విజేతలకు బహుమతులను చర్చిలో అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎస్ చేన్నారెడ్డి సర్పంచ్ బ్రహ్మయ్య బహుమతుల దాతలు గౌండ పెద్ద రాముడు శ్రీనివాసులు, సన్యాసి అన్నయ్యలు, వేముల నారాయణ నాగమద్దయ్య, పూజారి నారాయణ, సన్యాసి సురేష్, వడ్డేమాన్ ఈరన్నలు పాల్గొన్నారు. మొదటి బహుమతిని బోరెడ్డి పెద్ద నారాయణరెడ్డి పెద్ద కొట్టాల జేసిఎస్ ఆర్ బుల్స్ ప్రొద్దుటూరు రెండవ బహుమతి ఖాజాపురానికి చెందిన ఓనర్ రెడ్డి తృతీయ బహుమతి తాంద్రపాడుకు చెందిన ఆకెపోగు వరలక్ష్మి నాలుగవ బహుమతి గుండం చిన్నారెడ్డి కాణాల ఐదవ బహుమతి జై చంద్రారెడ్డి రాయల్ చెరువు, కృష్ణ ప్యాపిలి జట్లు గెలుపొందాయి.

మరిన్ని వార్తలు E-PAPERలో

చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య కేసులో.. మరో వ్యక్తి పచ్చరపల్లి నారాయణ అరెస్ట్

విశాలాంధ్ర- ఆలూరు: చిప్పగిరి మండలం గత నెల 27వ తేదీన చిప్పగిరి-గుంతకల్ రైల్వే బ్రిడ్జి దగ్గర చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య చేసిన మరో వ్యక్తి పచ్చరవల్లి నారాయణ అరెస్టు చేసినట్లు అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, డియస్పీ వెంకట రామయ్య తెలిపారు. మంగళవారం ఆలూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ రవి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ, డిఎస్పీ వెంకటరామయ్య మాట్లాడుతూ, గత నెల ఏప్రిల్ 27వ తేదీన చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య చేసిన వారిలో మరో వ్యక్తి నిందితునుగా పచ్చరపల్లి నారాయణ ఉన్నాడు అన్నారు. లక్ష్మీనారాయణ హత్య చేయడానికి పచ్చరవల్లి నారాయణ టిప్పర్ కొనడానికి ముందుగా రెండు లక్ష రూపాయలు సహాయం చేసినట్లు, మరోసారి వారు పారిపోవడానికి లక్ష రూపాయలు ఇచ్చినట్లు విచారించగా తేలిందని తెలిపారు. నిందితులను పట్టుకుని కేసును ఛేదించిన సీఐ రవి శంకర్ రెడ్డి, ఎస్సై, వారి సిబ్బందిని అడిషనల్ ఎస్పీ, డియస్పి అభినందించారు. నిందితున్ని అరెస్టు చేసి రిమాండు నిమిత్తము కోర్టుకు తరలిస్తున్నట్లు చెప్పారు.

కౌలు కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: కౌలుకు భూమిని తీసుకుని సాగు చేస్తున్న రైతులు కౌలు కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని రెవెన్యూ అధికారులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో విఆర్ఓ రంగముని మాట్లాడుతూ భూమిని కౌలు తీసుకున్న రైతులు కార్డులు పొందేందుకే రైతు గ్రామ సభలు అని వీఏఏ రాజశేఖర్ నాయక్, వీఆర్ఓ రంగమునిలు అన్నారు.

వీధి వ్యాపారస్తులుగా నమోదు అవ్వండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలో వీధి వ్యాపారం చేసుకుంటున్న వారందరూ సంక్షే మ కార్యదర్శుల ద్వారా చేపట్టిన సర్వేలో నమోదు చేసుకోవాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా వీధి వ్యాపారుల కోసం స్మార్ట్ స్ట్రీట్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా వీధి వ్యాపారులను గుర్తించి, వారికి గుర్తింపు కార్డు, వెండింగ్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మంగళవారం నుండి ప్రారంభమైన ఈ సర్వే ఈ నెల 17 వరకు జరుగుతుందని, వీధి వ్యాపారులు ఈ సదావ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం స్థానిక సచివాలయంలో సంక్షేమ కార్యదర్శిని సంప్రదించాలని కమిషనర్ వీధి వ్యాపారులకు సూచించారు.

రాస్తాలో తిరగమని ఉత్తర్వులు ఇవ్వలేదు

విశాలాంధ్ర - తుగ్గలి: రహదారి విషయంలో తమ పొలంలో సర్వే నెం 342 తిరగమని ఎలాంటి ఉత్తర్వులు తహశీల్దార్ ఇవ్వలేదని పందికొన రంగస్వామి తెలిపారు. మంగళవారం రంగస్వామి విలేకరులతో మాట్లాడుతూ గతంలో మీరు తిరుగుతున్న రాస్తా నందు ఎలాంటి అడ్డంకులు లేకుండా రాకపోకలు కొనసాగించవచ్చని తహశీల్దార్ రమాదేవి ఎండార్స్మెంట్ ద్వారా జల్లా సుంకన్నకు తెలిపినట్లు రంగస్వామి తెలిపారు. ఈ రహదారి విషయమై తహసీల్దార్ రమాదేవి గతంలో ఇచ్చిన ఎండార్స్మెంట్‌ను రద్దు చేసినట్లు ఎక్కడా కనపర్చలేదన్నారు.

తహశీల్దార్ వివరణ - తహశీల్దార్ రమాదేవి: రహదారి విషయంలో ఎలాంటి ఉత్తర్వులు రద్దు చేయలేదని జల్లా సుంకన్నకు గత తహశీల్దార్ వారు ప్లాన్ మార్క్ గ్రామ రికార్డుల, గ్రామ పటం మేరకు 342,351 నందు ప్లాన్ మార్క్ రాస్తా, కాలినడక లేదని ఉత్తర్వులు జారీ చేశారని, రిజిస్టేషన్ దస్తావేజునందు పొందు పరిచిన విదంగా తాను కొనుగోలు చేసినప్పటి నుండి ఏ రాస్తా నుండి తిరిగేవారో అదే రాస్తా ద్వారా తిరగమని తెలిపామన్నారు.

ఎద్దుల దొంగ అరెస్ట్..

విశాలాంధ్ర-పత్తికొండ: మండలంలోని జూటూరు గ్రామానికి చెందిన హరిజన సంజన్న, రాజులకు చెందిన నాలుగు ఎద్దులను వారి వామిదొడ్డిలో కట్టేసి ఉండగా గుర్తుతెలియని దుండగులు ఎద్దులను అపహరించారు. అర్బన్ సిఐ జయన్న కేసులోని ముద్దాయి రాయచూరు జిల్లా సింధనూరు పట్టణానికి చెందిన బురాన్ సాహెబ్ ను మంగళవారం పత్తికొండలోని హెూసూర్ క్రాస్ దగ్గర అరెస్టు చేసి, దొంగతనానికి ఉపయోగించిన ఫోర్ వీలర్‌ను ఎద్దులను అమ్మగా వచ్చిన రూ.2.60 లక్షల నగదును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న మరొక నిందితుని కోసం గాలింపు చేస్తున్నామని, త్వరలోనే అతనిని అరెస్టు చేస్తామని తెలిపారు.

రూ.45 కోట్లతో బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ మరమ్మత్తుకు ప్రతిపాదన

విశాలాంధ్ర- ఆదోని: పట్టణ ప్రజల దాహార్తితీర్చే బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ శాశ్వత మరమ్మత్తుల కోసం రూ.45 కోట్ల నిధులు మంజూరు కోసం కౌన్సిల్‌లో తీర్మానం చేసి ప్రభుత్వ మంజూరు కోసం ప్రతిపాదనలు చేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో ఇన్‌చార్జ్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లామహమ్మద్ గౌస్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. 41 అంశాలతో కూడిన అత్యవసర, ఒక అంశంతో కూడిన అజెండా సమావేశం జరుగగా 14 అంశాలు వాయిదా వేయగా 30 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ముందుగా వీరమరణం పొందిన జవాన్ మురళీనాయక్ మృతి పట్ల కౌన్సిల్ సభ్యులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. గత ఏడాది కాలంగా పెండింగ్‌లో వున్న కౌన్సిలర్ల బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని కౌన్సిలర్ సందీప్‌రెడ్డి కోరారు. అవిశ్వాసంలో నెగ్గి మొదటి వైస్‌చైర్మన్ ఎంఎంజి గౌస్‌ను చైర్‌పర్సన్‌గా ఎన్నుకోవడం, ముస్లీం మైనార్టీలకు అవకాశం రావడం, కల్పించిన మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డికి, కౌన్సిలర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ చైర్‌పర్సన్ శాంత ఎమ్మెల్యే పార్థసారధితో కలిసి కౌన్సిల్‌లో వైసీపీ కౌన్సిలర్ల వార్డుల్లో అభివృద్ధి పనులను అడ్డుకోవడం జరిగిందని, వైసీపీ మరో 10 నెలల కాలం పాటు పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధికి పాటుపడుతోందని వైస్ చైర్మన్ నరసింహులు, 36వ వార్డు కౌన్సిలర్ సందీప్ రెడ్డిలు అన్నారు. లక్ష్మమ్మ అవ్వ జాతరను దృష్టిలో పెట్టుకొని పట్టణంలోని వీధుల్లో విద్యుత్ దీపాల సమస్య లేకుండ, లక్ష్మమ్మఅవ్వ జాతరలో అన్ని ఏర్పాట్లు చేయాలని చైర్‌పర్సన్ గౌస్, కౌన్సిలర్ ఉస్మాన్‌బాష అధికారులను కోరారు. నీటి కొరతను దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ ఎస్ఎస్ ట్యాంక్ నుండి నీటి సరఫరాను నిలిపివేయడంపై కౌన్సిలర్ బాలాజీ మున్సిపల్ కమీషనర్ కృష్ణను ప్రశ్నించారు. పట్టణాభివృద్ధి, ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండ వుండేందుకే నిర్ణయం తీసుకోవడం జరిగిందని కమీషనర్ సమాధానమివ్వగా ఒక నీటి ట్యాంకర్‌కు వెయ్యి నిర్ణయించడం మంచిదైనప్పటికి, ఆయా వార్డుల్లో కౌన్సిలర్ల అభ్యర్థన మేరకు ఉచితంగా ట్యాంకర్లు పంపిణీ చేయాలని కౌన్సిలర్ బాలాజీ కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. పశువుల సంత సుంకం వసూలు 12 అంశంలో మొదటి అంశాన్ని వాయిదా వేయాలని టీడీపీ కౌన్సిలర్ పార్వతీ వైస్‌చైర్మన్ నరసింహులతో వాగ్వాదం చేశారు. బీజేపీ మద్దతుదారు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ 35వ వార్డులో అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలపడంతో వెంటనే ఆమె కౌన్సిల్ సమావేశం నుండి వెళ్లిపోయారు. ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన గౌస్‌కు చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటి సమావేశం కావడంతో కౌన్సిలర్‌లు ఫోటోలు దిగారు, ఈ నెల 19వ తేదిన నూతన చైర్‌పర్సన్ ఎన్నికకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ అనుపమ, డీఈ వెంకటచలపతి, ఆర్ఓ నాసిర్ హుసేన్, టీపీఓ బాలమద్దయ్య, ఏఈ జనార్ధన్‌రెడ్డి, సీ-1 జుబియా, ఆర్ఐ చంద్రమోహన్, డెలికేషన్ ఏఈలు భువన్‌చంద్రారెడ్డి, పావని, శానిటేషన్ సిబ్బంది రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా గిరక బండి లాగుడు పోటీలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం తాలూకా స్థాయి గిరిక బండి లాగుడు పోటీలను టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో 15 జతల కాడెద్దులు పాల్గొన్నాయి. గిరక బండి లాగుడు పోటీల్లో నువ్వా నేనా అన్న రీతిలో కాడెద్దులు హెూరాహెూరీగా పోటీ సాగింది. ఇందులో హనుమాపురం గ్రామానికి చెందిన గోవిందప్ప కాడెద్దులు 20 నిమిషాల్లో 2995 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. రచ్చుమర్రి గ్రామానికి చెందిన మరియ గౌడు కాడెద్దులు 2991.5 అడుగులు లాగి ద్వితీయ స్థానంలో నిలిచాయి. అలాగే కంబళదిన్నె గ్రామానికి చెందిన గజ్జల ఉసేని కాడెద్దులు 2700 అడుగులు లాగి మూడవ స్థానంలోనూ, హెచ్.మురవణి గ్రామానికి చెందిన వెంకటేష్ కాడెద్దులు 2590 అడుగులు లాగి నాల్గవ స్థానంలో నిలిచాయి. తాలూకా స్థాయి గిరక బండి లాగుడు పోటీల్లో విజేతలుగా నిలిచిన కాడెద్దుల యజమానులకు వరుసగా మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ రాఘవేంద్రరెడ్డి హనుమాపురం గోవిందప్పకు రూ.15 వేలు, టీడీపీ గ్రామ నాయకులు గోనుమాను నరసన్న రచ్చుమర్రి మరియగౌడ్‌కు రూ.10 వేలు, టీడీపీ నాయకులు కల్లుగొట్ల లక్ష్మన్న రూ.8 వేలు, వీబీకే బుసిరెడ్డి హెచ్ మురవణి వెంకటేష్‌కు రూ.5 వేలు నగదును ప్రోత్సాహక బహుమతులుగా అందజేశారు. ఆర్గనైజర్లు నాగేష్, బాలరాజు, బసవరాజు, చింత కుంట హనుమంతుడు, కలుగొట్ల రాముడు, గురుమూర్తి, మల్లికార్జునపాల్గొన్నారు.

పరిశ్రమలను అడ్డుకోవడం సమంజసం కాదు : టీజీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: 50 ఏళ్ల కిందట పేపర్ మిల్లు నిర్మాణం కొరకు కర్నూలుకు రావడం జరిగిందని, అప్పట్లో కొంత మంది ప్రజాసంఘాల పేరుతో పేపర్ మిల్లును అడ్డుకోవడానికి ప్రయత్నించారని, ప్రజలకు ఉపాధి కల్పించాలి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేసే వారే పరిశ్రమలు రాకుండా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మంగళవారం మౌర్యన్‌లో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఎక్కువ ప్రాంతాల్లో నీటి కలుషితంగా ఉంటుందని, దానిని అలాగే తాగితే ప్రజలు అనారోగ్యం పాలు అయ్యే అవకాశం ఉందన్నారు. కలుషిత నీటిని క్లోరిన్ ట్రీట్మెంట్ ద్వారా శుద్ధిచేసి ప్రజలకు అందజేస్తున్నాట్లు తెలిపారు. నీటి శుద్ధికి అత్యంత చౌకైన విధానం క్లోరిన్ ట్రీట్మెంట్ అని, క్లోరిన్ తయారీ పరిశ్రమను అడ్డుకునేందుకు ప్రజల్లో ఆపోహలు పెంచేందుకు కొంతమంది పూనుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. తమ కంపెనీ విస్తరణలో పిటిఎఫ్ఈ తయారీలో పిఎఫ్ఓఏ ప్రమాదకరమని చెప్తున్నారని, తమ కంపెనీ విస్తరణలో పీఎఫ్ఓఏ కెమికల్ కానీ దాని సంబంధిత లవణాలను కానీ వాడడం లేదన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వారు వారికి ఎలాంటి అనుమానాలు ఉన్న సరైన వివరణ తీసుకుని ప్రజలకు తెలియ చెప్పాలన్నారు.

పత్తికొండలో పట్టపగలే దొంగతనం

విశాలాంధ్ర-పత్తికొండ: నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో మంగళవారం పట్టపగలే దొంగతనం చోటు చేసుకుంది. పట్టణంలోని కుమ్మరి వీధిలో నివాసం ఉంటున్న లక్ష్మన్న, మునిలక్ష్మి ఇంటిలోకి పట్టపగలే దొంగలు చొరబడి బీరువాతాలాలను ధ్వంసం చేసి బీరువాలో ఉన్న ఐదు తులాల బంగారు నగలు, రూ.13వేల నగదును ఎత్తుకెళ్లినట్లు బాధితులు వాపోయారు. అర్బన్ సీఐ జయన్న డాగ్ స్క్వాడ్ వేలిముద్ర నిపుణులను పిలిపించి కేసు దర్యాప్తు చేపడతామని తెలిపారు.

బాలికల హక్కు చట్టాలపై

విశాలాంధ్ర- వెల్దుర్తి: మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామంలో అంగన్వాడీ సెంటలో బాల్య, బాలికల, రక్షణ హక్కు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికల, రక్షణ హక్కు కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడిపిఓ, సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ ఆడపిల్లలు ఆపదలో ఉన్నప్పుడు, వన్ జీరో నైన్ ఎయిట్‌కు 1098 కాల్ చేసి, ఆపద నుండి బయటపడడానికి, ఈ నంబర్ పనిచేస్తుందని, దిశా చట్టం కూడా, ఈశ్వర బాలికలకు ఉపయోగపడుతుందని, దిశా చట్టానికి సంబంధించిన యాప్‌ను, ప్రతి కిషోర్ బాలిక వారి మొబైల్స్‌లో, ఆప్ డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయభారతి, వెంకటేశ్వరమ్మ, ఆదిలక్ష్మి, శిరీష, ఆశా కార్యకర్త, కిశోర బాలికలక పాల్గొన్నారు.

భూ సేకరణ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: భూ సేకరణ కేసులను త్వరితగతిన పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో భూ సేకరణ కేసుల పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కర్నూలు, ఆదోని, పత్తికొండ డివిజన్లకు సంబంధించి మండలాల వారీగా భూసేకరణ కేసుల గురించి సమీక్షించారు.ఏ మండలంలో ఎన్ని భూసేకరణ సమస్యలు ఉన్నాయి, ఎంత డబ్బు చెల్లించాల్సి ఉంది, అందుకు సంబంధించి తీసుకున్న చర్యల గురించి కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను అడిగి తెలుసుకున్నారు.భూసేకరణకు సంబంధించి కోర్టు కేసులపై వెంటనే స్పందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పరిహారం చెల్లింపునకు సంబంధించి అవసరమైన నిధుల కేటాయింపు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని, ఈ అంశంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్‌కి సూచించారు. శాఖల వారీగా ఏఏ కేసులు ఉన్నాయి, ఎంత డబ్బు చెల్లించాలి అన్న వివరాలతో నివేదికను సిద్ధం చేయాలని కలెక్టర్ డిఆర్వోను ఆదేశించారు.

క్రమశిక్షణతో కూడిన సాధన అవసరం : టీజీ

విశాలాంధ్ర - కర్నూలు: క్రీడాకారులు క్రమశిక్షణతో కూడిన సాధన చేస్తేనే తాము అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు అని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మంగళవారం కర్నూల్ నగరంలోని బీ క్యాంప్‌లో ఉన్న శ్రీ లక్ష్మీ టీజీ వెంకటేష్ కళ్యాణ మండపంలో జిల్లా ఉషు సంఘం అధ్యక్షుడు డాక్టర్ శంకర్ శర్మ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి 10వ సబ్ జూనియర్, 11వ జూనియర్, సీనియర్ పోటీలను జిల్లా క్రీడాల అభివృద్ధి అధికారి భూపతి రావు, రాష్ట్ర ఉషు సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆది విష్ణు, నరసింహారావు, జిల్లా ఒలంపిక్ సంఘం సీఈవో విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉషు లాంటి మార్షల్ ఆర్ట్స్ ను నేర్చుకుంటే ఆపద సమయాల్లో తమని తాము కాపాడుకోవడం తోపాటు ఇతరులను రక్షించేందుకు ఈ క్రీడా దోహదపడుతుందన్నారు. క్రీడాకారుల సంక్షేమం కోసం టీజీవి సంస్థలు ఎల్లప్పుడూ ముందుంటుంది అన్నారు. క్రీడాకారులు స్ఫూర్తిని ప్రదర్శించి పోటీలలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా ఉషు సంఘం అధ్యక్షుడు డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ క్రీడాకారులు స్నేహభావాన్ని అలవర్చుకొని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి పోటీలలో పాల్గొనాలని అన్నారు. రాష్ట్ర ఉషు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆది విష్ణు, నరసింహారావు, పోటీల నిర్వాహక కార్యదర్శి టి శ్రీనివాసులు, రాష్ట్ర ఉషు సంఘం ఉపాధ్యక్షుడు సుందరరావు,సంయుక్త కార్యదర్శి శివకుమార్, ఎన్ఎస్ శిక్షకుడు సాయి మోహన్, రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి,జిల్లా స్కేటింగ్ సంఘం సీఈవో సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ అకాడమి ఆధ్వర్యంలో చలో ఉర్దూ లైబ్రరీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చలో ఉర్దూ లైబ్రరీ ఉద్యమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఉర్దూ అకాడమి సెక్షన్ ఇంచార్జి సయ్యద్ ఇస్మాయిల్ అధ్యక్షతన నంద్యాలలో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నంద్యాల జేఐహెచ్ అధ్యక్షులు, కార్వానే ఉర్దూ కార్య నిర్వహక అధ్యక్షులు అబ్దుల్ సమద్, ఆ.ప్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ సి.అబ్దుల్ అజీజ్, ఐయుఎంఎల్ మౌలానా అబ్దుల్ సలామ్, అపూటా జిల్లా అధ్యక్షులు షమీమ్, లైబ్రేరియన్ జమాల్, జోయా కోచింగ్ విద్యార్థులు, ఇతర కాలేజి విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాలీని జెండా ఊపి అబ్దుల్ సమద్ ప్రారంభించారు. తదనంతరం జరిగిన సమావేశంలో సమద్ మాట్లాడుతూ ఉర్దూ అకాడమి ఉర్దూ అభివృద్ధిలో భాగంగా చలో ఉర్దూ లైబ్రరీ ఉద్యమం ప్రారంభించడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉర్దూ లైబ్రరీలను ఆధునికంగా తీర్చిదిద్ది పాఠకులను ఆకర్షించే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. విద్యార్థులకు, పరిశోధనలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలన్నారు. సెమినార్లు ఏర్పాటు చేయాలన్నారు. ఉర్దూ ప్రియులు లైబ్రరీకి పుస్తకాలు డొనేట్ చేయాలని, లైబ్రరీ సందర్శించాలని సమద్ కోరారు. సమావేశంలో అబ్దుల్ అజీజ్, మౌలానా సలాం, షమీం బాను మాట్లాడి సూచనలు చేసారు. ఉర్దూ అకాడమి తరుపున సయ్యద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ నంద్యాలలో మంచి సహకారం ఉందని, ఉర్దూ అభివృద్ధికి వక్తలు చేసిన సూచనలు ఉర్దూ అకాడమి దృష్టికి తీసుకొని పోతామన్నారు.

జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా చదరంగం సంఘం ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారెడ్డి నిర్వహణలో మంగళవారం సంజీవనగర్‌లో ఉన్న రామకృష్ణ విద్యాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 11 ఏళ్లలోపు బాల బాలికల జిల్లాస్థాయి చదరంగం పోటీలు ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ ముఖ్య అతిథిగా, గౌరవ అతిథులుగా ఎస్‌ఆర్ జి చెస్ అకాడమీ గౌరవాధ్యక్షులు రాజేష్, క్రీడాభారతి జిల్లా కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్ పాల్గొన్నారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు అధికమవుతాయన్నారు. మొబైల్ ఫోన్ పిల్లలలో దుష్ప్రభావం చూపుతున్నదని, దాని నుంచి పిల్లల దృష్టి క్రీడలపై ఉండేలా చేస్తే పిల్లల మేధో వికాసం జరుగుతుందన్నారు. నిమ్మకాయల సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, కళలు వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో పాల్గొంటే క్రమశిక్షణ కూడా అలవడుతుందని, తల్లిదండ్రులు విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాలని కోరారు. డాక్టర్ రవికృష్ణ, రాజేష్ చదరంగం బోర్డుపై పావులు కదిలించి పోటీలు లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్ రాజేష్ లతో పాటు ఆర్బిటర్ సుజాత, వ్యాయామ ఉపాధ్యాయులు కళ్యాణ చక్రవర్తి, వందమంది క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీబీఎస్సీ ఫలితాల్లో రిడ్జ్ స్కూల్ ప్రతిభ

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: సీబీఎస్సీ పదో తరగతి ఫలితాలలో రిడ్జ్ స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను సాధించారని పాఠశాల సిఇఓ జి.గోపినాథ్ తెలిపారు. మొత్తం 111 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 90శాతంపై 30 మంది విద్యార్థులు, 80శాతంపై 63 మంది విద్యార్థులు, 70శాతం పైన 84 మంది విద్యార్థులు, 60శాతంపై 102 మంది విద్యార్థులు ప్రతిభ సాధించారు. టి.కేదార్ రెడ్డి 486, ఎస్. నందిని రెడ్డి 479, టీవీ. తేజోదయ్ 478, వి.దాక్ష 475, ఎస్.గౌతం 474, పెరుగు లక్ష్మీ గాయత్రి 473, మార్కులతో ప్రతిభను చాటారు. ఈ అద్భుత ప్రతిభను సాధించిన విద్యార్థులను, అందుకు కృషి చేసిన అధ్యాపకులను, విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాల సీఈవో జి.గోపీనాథ్ కోసీఈవో సౌమ్యాగోపినాథ్, డీన్ రాజేంద్రన్ ,ప్రిన్సిపాల్ ఎ.రాజ్ కమల్, కోఆర్డినేటర్ హరికృష్ణ అభినందించారు

ఉర్దూ యూనివర్శిటీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటీలో గత ఏప్రిల్ నెలలో జరిగిన యూజీ నాల్గవ సెమిస్టర్ బీఏ ఎకనామిక్స్ (హానర్స్), బీకామ్ (హానర్స్), ఇంటిగ్రేటెడ్ ఎం.ఎస్సి జువాలాజి, ఆరో సెమిస్టర్ బీఏ (హెచ్.ఈ.పి), బీకామ్ కంప్యూటర్ అప్లికేషన్స్, ఎనిమిదో సెమిస్టర్ ఇంటిగ్రేటెడ్ ఎం.ఎస్సి బాటని, జువాలాజి మరియు పదో సెమిస్టర్ ఇంటిగ్రేటెడ్ ఎం.ఎస్సి బాటని, జువాలాజి పరీక్షల ఫలితాలను మంగళవారం ఇంచార్జి వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ పిఎస్ షావలి ఖాన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.లోకనాథ విడుదల చేశారు. విద్యార్థులు తమ ఫలితాలను యూనివర్సిటీ వెబ్ సైట్ నుండి పొందగలరని వారు తెలిపారు. ఫలితాల విడుదలకు కృషి చేసిన ఎగ్జామినేషన్ విభాగం సిబ్బందిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మహబూబ్ బాష, ఎగ్జామినేషన్ విభాగం సైన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.నబియా సుల్తానా, ఆర్ట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.వెంకటప్ప, సిబ్బంది మురళీ తదితరులు పాల్గొన్నారు.

సీబీఎస్‌సీ పరీక్ష ఫలితాల్లో లాస్య రెడ్డి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: కర్నూలు పట్టణ సమీపాన దిన్నెదేవరపాడు నందున్న కట్టమంచి సెకండరీ పాఠశాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా విడుదలైన పదో తరగతి సీబీఎస్ఈ పరీక్షా ఫలితాల్లో డి.లాస్యరెడ్డి అనే విద్యార్థిని 496/500 మార్కులు సాధించి స్టేట్లోనే మొదటి స్థానంగా నిలిచి, జిల్లా స్థాయిలో ప్రభంజనం-సృష్టించింది. ఇందుకు గాను ఆ విద్యార్థినిని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం ఏజీఎం సురేష్ విద్యార్థిని అభినందించారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఏజీఎం సురేష్ పాఠశాల రంగారెడ్డి ప్రిన్సిపల్ కీర్తి, డీన్ శ్రీ పవన్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్‌ను కలిసిన ఆళ్లగడ్డ జనసైనికులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : జనసేన పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ అబిద్ మీర్జా ను ఆళ్లగడ్డ జనసైనికులు కలిశారు. మంగళగిరిలోని జనసేన రాష్ట్రస్థాయి మైనార్టీ నాయకుల సమావేశంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయనను రాయలసీమ జోనల్ కమిటీ మెంబర్ మాబు హుస్సేన్, ఆళ్లగడ్డ జనసేన పార్టీ మైనార్టీ నాయకులు దస్తగిరి, ఉయ్యాలవాడ మండల నాయకులు దూదేకుల బాబు, అబ్దుల్లా, చాగలమర్రి, సిరివెళ్ల మండల నాయకులు రఫీ, జమాల్ లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జనసేన పార్టీ ఒంగోలు జిల్లా అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లైవ్ స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ రియాజ్‌ను కూడా మర్యాదపూర్వకంగా కలిశారు.

యాదవ సంఘం అధ్యక్షుడిగా బీవీ భాస్కర్ యాదవ్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ తాలూకా యాదవ సంఘం అధ్యక్షులుగా పట్టణానికి చెందిన బివి భాస్కర్ యాదవ్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు శ్రీనివాస యాదవ్ నియమించారు. మంగళవారం భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి ఆళ్లగడ్డ తాలూకా యాదవ సంఘం అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా యాదవుల అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు యాదవ కుటుంబాలకు అందేలా చొరవ తీసుకుంటానని ఆయన తెలిపారు. తన నియమాకానికి సహకరించిన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

కామ్రేడ్ నక్కి రామన్న 35వ వర్ధంతిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జిల్లాలోని డోన్ ప్రాంత ప్రజా ఉద్యమాల నాయకుడు, భూ పోరాటాల యోధుడు అమరజీవి కామ్రేడ్ నక్కి రామన్న 35వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 15వ తేదీ జిల్లాలోని అన్ని పట్టణ, మండల కేంద్రాలలో నివాళులర్పించి ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ఓ ప్రకటనలో సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా డోన్ మండల కటారు కొండ గ్రామం నుండి భూ పోరాటాల ద్వారా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ డోన్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో పార్టీ ప్రజా సంఘాల నిర్మాణం చేపడుతూ పేద ప్రజలకు అండగా ఆ ప్రాంతంలో ఉన్న ఫ్యాక్షనిజాన్ని ప్రజా ఉద్యమాల ద్వారా నిర్మలిస్తూ ప్రజా సమస్యలను ముందుకు తీసుకొని పోయేవారని, ఆయన ఆశయాలకు నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు పోయే విధంగా నక్కి రామన్న 35 వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు పిలుపు నిచ్చారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-అవుకు: అవుకు మెట్టుపల్లి గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో అవుకు పట్టణానికి చెందిన ముడావత్ రసూల్ నాయక్ (61) మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు అవుకు పట్టణానికి చెందిన ముడావత్ రసూల్ నాయక్ మెట్టుపల్లి టన్నెల్ నిర్మాణ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. మంగళవారం ఉదయం ద్విచక్ర వాహనంపై పనికి బయలుదేరగా రామవరం నుండి మొక్కజొన్న లోడుతో వస్తున్న లారీ మెట్టుపల్లి అవుకు గ్రామాల మధ్య మోరీ వద్దకు రాగానే ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో ముడావత్తు రసూల్ నాయక్ అక్కడికక్కడే మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తము మృతదేహాన్ని అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య లక్ష్మీదేవి బాయ్, ఇద్దరు కుమార్తెలు ఓ కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

గాలి, వాన బీభత్సం

విశాలాంధ్ర - బనగానపల్లె: మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో బనగానపల్లె పట్టణం, మండల వ్యాప్తంగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. కలాలల్లో మొక్కజొన్న, మిరప ఆరబోసిన రైతులకు మామిడి రైతులకు, తీవ్ర నష్టం వాటిల్లింది. వేసవిలో ఎండలతో తీవ్ర ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న జనాలకు భారీగా వర్షం పడడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.

కిషోర బాలికలు చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర - పాములపాడు : కిశోర బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ లలితా ప్రభావతి తెలిపారు. మంగళవారం మండలంలోని చెలిమిళ్ళ, లింగాల గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలలో 18 ఏళ్లలోపు బాలికలకు బాలికల హక్కుల గురించి చట్టాలపై అవగాహన కల్పించారు. బాలికలకు జీవించే హక్కు, సంరక్షణ హక్కు, నిర్ణయాల్లో భాగస్వామ్యం వహించే హక్కు, వికాసం చెందే హక్కు కలిగి ఉన్నారని అన్నారు. అంతేకాక మైనర్ బాలికలపై లైంగిక దాడులు లైంగిక ఒత్తిళ్లు ఉన్నట్లయితే రక్షణ చట్టంగా పోక్సో చట్టం ఉందన్నారు. పోక్సో మహిళలకు రక్షణ కవచం లాంటిది అన్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన కూటమి సర్కార్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: రాష్ట్రంలోని నిరుద్యోగులను కూటమి సర్కార్ నిలువునా మోసం చేసిందని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేంద్ర నాయుడు కూటం ప్రభుత్వాన్ని విమర్శించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మహేంద్ర నాయుడు మాట్లాడుతూ డీఎస్సీ పేరుతో 24 వేలకు పైగ ఖాళీగా ఉంటే 16 వేలు పోస్టులు భర్తీ చేసి మిగతా పోస్టులకు మ్మొండి చేయ్యి చూపింది అలగే యూనివర్శిటీల్లో, మెడికల్ కలలెజీల్లో, లైబ్రెరిలో, జూనియర్, డిగ్రీ కాలేజీల్లో సంవత్సరాలుగ ఖాళీగ ఉన్నాయి, ఆ ఉద్యోగల భర్తీ పై ఎలాంటి ఆలోచన చేయ్యడం లేదన్నారు. 2014-19 లో కూడా తెలుగుదేశం ప్రభుత్వం నిరుద్యోగులకు భృతి ఇస్తామంటూ ఎంతో ఆర్భాటంగా ప్రకటించింది. వారి పార్టీలోని రాజకీయ నిరుద్యోగులకు మాత్రమే భృతి కల్పించి, నిరుద్యోగులను మోసం చేశారు. తిరిగి తాజా ఎన్నికల్లో కూటమి పార్టీలను గెలిపిస్తే లక్షల సంఖ్యలో ఉద్యోగాలు, నిరుద్యోగులకు భృతి చెల్లిస్తామంటూ ఆశలు కల్పించారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత ఎందుకు దీనిపై బడ్జెట్‌లో కనీస కేటాయింపులు కూడా చేయ లేదు? ప్రతిసారీ గత ప్రభుత్వం అప్పులు చేయ్యాడం వల్లనే ఎవరికి న్యాయం చేయలేక పోతున్నామంటూ చంద్రబాబు పదేపదే అబద్దాలు చెప్పి అందరి చెవుల్లో పూలు పెడుతున్నారు. అధికారంలోకి రాకముందు పవన్ కల్యాణ్ ఎగిరేగిరి గంతులేసిన వ్యక్తి నేడు నిరుద్యోగులకు న్యాయం చేయ్యటంలో మెసం చేశారు. అధికారమే లక్ష్యం జరిగిన లోకేష్ పాద యాత్ర పనికిరాని యాత్రగ చరిత్రలో మిగిలిపోతుంది. ఎన్నికల నాడు ఇచ్చిన హామీలను అమలు చేయ్యకుండ చంద్రబాబు మెసం వల్లే నేడు ప్రజలు, నిరుద్యోగులు ఆత్మహత్యలు జరుగుతున్నాయి. భవిష్యత్‌లో యూత్ కాంగ్రెస్ అన్ని వర్గాలకు అండగ ఉంటు పోరాటం చేస్తూంది.ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా చైర్మెన్ ఎస్‌సి బజారన్న, ఓబిసి జిల్లా చైర్మెన్ డివి సాంబశివుడు, మైనారిటీ సెల్ జిల్లా చైర్మెన్ షేక్ ఖాజా హుస్సేన్, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకట్, అశోక్, రాజు, మహేష్, వంశి, నంద తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దుచేసి కనీస వేతనం రూ.26వేలు, 8 గంటల పని విధానం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని తదితర సమస్యలపై ఈనెల 20 తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు, ఐఎఫ్‌టియు నాయకులు చౌడప్ప పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని నిశాంతి భవనంలో మంగళవారం కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఏఐటీయుసి నాయకులు ఓబులేసు, సిఐటియు నాయకులు లక్ష్మణ్ ఐ ఎఫ్ టి యు నాయకులు చౌడప్ప అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్దేశించి సుంకయ్య, నాగరాజు, చౌడప్పలు మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని, అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని మాయమాటలు చెప్పారన్నారు. కార్మికులకు వ్యతిరేకమైన కార్పొరేట్ పెట్టుబడుదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొని వచ్చి కనీస వేతనం అడగకుండా సంఘం పెట్టుకోవడానికి వీలు లేకుండా ఎనిమిది గంటల పని విధానాన్ని తుంగలో తొక్కి రోజుకు 14 గంటలు పని చేసే చట్టాలు తీసుకొని రావడం కార్మిక ఉనికికే ప్రమాదకరమన్నారు. కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడి దారులకు అనుకూలంగా పాలన చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 20వ తేదీన కార్మిక శక్తిని చూపించాలని ఈ విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను కల్పించలని ఈనెల 20 తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కష్టపడి పని చేసే చెమటోడ్చిన కార్మికులందరూ కార్మిక ఉద్యోగ ద్రోహి నరేంద్ర మోడీ, చంద్రబాబు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కదం తొక్కి కార్మికుల ఎర్రజెండా సత్తా చూపాలని పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, భూమన శ్రీనివాసులు, ఆర్టీసీ ఎంప్లా యిస్ యూనియన్ నాయకుడు రాయుడు, ఎస్‌టియు టీచర్ సంఘ నాయకులు మౌలాలి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శివ రాముడు, మస్తాన్, ప్రతాప్, మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుశీలమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు వేదవతి, అధ్యక్ష కార్యదర్శులు గౌస్, లక్ష్మణ్, ఎల్ఐసి ఇన్సూరెన్స్ నాయకులు సెక్యూరిటీ గార్డ్స్ తదితర కార్మిక సంఘాల అనుబంధం నాయకులు పాల్గొన్నారు.

రూ.45 కోట్లతో బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ మరమ్మత్తుకు ప్రతిపాదన

విశాలాంధ్ర- ఆదోని: పట్టణ ప్రజల దాహార్తితీర్చే బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ శాశ్వత మరమ్మత్తుల కోసం రూ.45 కోట్ల నిధులు మంజూరు కోసం కౌన్సిల్‌లో తీర్మానం చేసి ప్రభుత్వ మంజూరు కోసం ప్రతిపాదనలు చేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో ఇన్‌చార్జ్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లామహమ్మద్ గౌస్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. 41 అంశాలతో కూడిన అత్యవసర, ఒక అంశంతో కూడిన అజెండా సమావేశం జరుగగా 14 అంశాలు వాయిదా వేయగా 30 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ముందుగా వీరమరణం పొందిన జవాన్ మురళీనాయక్ మృతి పట్ల కౌన్సిల్ సభ్యులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. గత ఏడాది కాలంగా పెండింగ్‌లో వున్న కౌన్సిలర్ల బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని కౌన్సిలర్ సందీప్‌రెడ్డి కోరారు. అవిశ్వాసంలో నెగ్గి మొదటి వైస్‌చైర్మన్ ఎంఎంజి గౌస్‌ను చైర్‌పర్సన్‌గా ఎన్నుకోవడం, ముస్లీం మైనార్టీలకు అవకాశం రావడం, కల్పించిన మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డికి, కౌన్సిలర్‌లకు కృతజతలు తెలిపారు. మాజీ చైర్‌పర్సన్ శాంత ఎమ్మెల్యే పార్థసారధితో కలిసి కౌన్సిల్‌లో వైసీపీ కౌన్సిలర్ల వార్డులో అభివృద్ధి పనులను అడ్డుకోవడం జరిగిందని, వైసీపీ మరో 10 నెలల కాలం పాటు పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధికి పాటుపడుతోందని వైస్‌చైర్మన్ నరసింహులు, 36వ వార్డు కౌన్సిలర్ సందీప్ రెడ్డిలు అన్నారు. లక్ష్మమ్మ అవ్వ జాతరను దృష్టిలో పెట్టుకొని పట్టణంలోని వీధుల్లో విద్యుత్ దీపాల సమస్య లేకుండ, లక్ష్మమ్మఅవ్వ జాతరలో అన్ని ఏర్పాట్లు చేయాలని చైర్‌పర్సన్ గౌస్, కౌన్సిలర్ ఉస్మాన్‌బాష అధికారులను కోరారు. నీటి కొరతను దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ ఎస్ఎస్ ట్యాంక్ నుండి నీటి సరఫరాను నిలిపివేయడంపై కౌన్సిలర్ బాలాజీ మున్సిపల్ కమీషనర్ కృష్ణను ప్రశ్నించారు. పట్టణాభివృద్ధి, ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండ వుండేందుకే నిర్ణయం తీసుకోవడం జరిగిందని కమీషనర్ సమాధానమివ్వగా ఒక నీటి ట్యాంకర్‌కు వెయ్యి నిర్ణయించడం మంచిదైనప్పటికి, ఆయా వార్డుల్లో కౌన్సిలర్‌ల అభ్యర్థన మేరకు ఉచితంగా ట్యాంకర్లు పంపిణీ చేయాలని కౌన్సిలర్ బాలాజీ కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. పశువుల సంత సుంకం వసూలు 12 అంశంలో మొదటి అంశాన్ని వాయిదా వేయాలని టీడీపీ కౌన్సిలర్ పార్వతీ వైస్‌చైర్మన్ నరసింహులతో వాగ్వాదం చేశారు. బీజేపీ మద్దతుదారు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ 35వ వార్డులో అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలపడంతో వెంటనే ఆమె కౌన్సిల్ సమావేశం నుండి వెళ్లిపోయారు. ఇన్‌చార్జీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన గౌస్‌కు చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటి సమావేశం కావడంతో కౌన్సిలర్‌లు ఫోటోలు దిగారు, ఈ నెల 19వ తేదిన నూతన చైర్‌పర్సన్ ఎన్నికకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ అనుపమ, డీఈ వెంకటచలపతి, ఆర్ఓ నాసిర్ హుసేన్, టీపీఓ బాలమద్దయ్య, ఏఈ జనార్ధన్‌రెడ్డి, సీ-1 జుబియా, ఆర్ఐ చంద్రమోహన్, డెలికేషన్ ఏఈలు భువన్‌చంద్రారెడ్డి, పావని, శానిటేషన్ సిబ్బంది రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి



విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దుచేసి కనీస వేతనం రూ.26వేలు, 8 గంటల పని విధానం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని తదితర సమస్యలపై ఈనెల 20 తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు, ఐఎఫ్‌టియు నాయకులు చౌడప్ప పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని నిశాంతి భవనంలో మంగళవారం కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఏఐటీయుసి నాయకులు ఓబులేసు, సిఐటియు నాయకులు లక్ష్మణ్ ఐ ఎఫ్ టి యు నాయకులు చౌడప్ప అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్దేశించి సుంకయ్య, నాగరాజు, చౌడప్పలు మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని, అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని మాయమాటలు చెప్పారన్నారు. కార్మికులకు వ్యతిరేకమైన కార్పొరేట్ పెట్టుబడుదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొని వచ్చి కనీస వేతనం అడగకుండా సంఘం పెట్టుకోవడానికి వీలు లేకుండా ఎనిమిది గంటల పని విధానాన్ని తుంగలో తొక్కి రోజుకు 14 గంటలు పని చేసే చట్టాలు తీసుకొని రావడం కార్మిక ఉనికికే ప్రమాదకరమన్నారు. కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడి దారులకు అనుకూలంగా పాలన చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 20వ తేదీన కార్మిక శక్తిని చూపించాలని ఈ విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, భూమన శ్రీనివాసులు, ఆర్టీసీ ఎంప్లా యిస్ యూనియన్ నాయకుడు రాయుడు, ఎస్‌టియు టీచర్ సంఘ నాయకులు మౌలాలి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శివ రాముడు, మస్తాన్, ప్రతాప్, మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుశీలమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు వేదవతి, అధ్యక్ష కార్యదర్శులు గౌస్, లక్ష్మణ్, ఎల్ఐసి ఇన్సూరెన్స్ నాయకులు సెక్యూరిటీ గార్డ్స్ తదితర కార్మిక సంఘాల అనుబంధం నాయకులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: మూడో పట్టణ పోలీసులు సోమవారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించారు. డ్రంకెన్ డ్రైవ్‌లో నలుగురు పట్టుబడ్డారు. వీరందరిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. కర్నూలు జెఎఫ్ సిఎం కోర్టు వారు ఒక్కొక్కరిపై రూ.10 వేల జరిమానా విధించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన నలుగురు గురిపై ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారు.

అసత్య ప్రచారాన్ని మానుకోవాలి : టీడీపీ

విశాలాంధ్ర - నందవరం: ఎన్టీఆర్ ఆరోగ్య ఆసరా ఆగి పోయిందని, వైసీపీ నాయకులు అసత్య ప్రచారాన్ని మానుకో వాలని టీడీపీ సీనియర్ నాయకులు, మండల క్లస్టర్ ఇంచార్జ్ కాశీంవలి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 ఏళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వము జననీ సురక్ష యోజన పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, ప్రసవం తర్వాత తల్లికి రూ.5 వేల అందించడం జరుగుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో వైఎస్సార్ సురక్ష అని, మళ్లీ కూటమి ఎన్టీఆర్ ఆరోగ్య ఆసరా అని పథకాన్ని ప్రారంభించి, డెరెక్ట్ అకౌంట్ ట్రాన్సుర్ ద్వారా మహిళల అకౌంట్లకు రూ.5 వేలు అందిస్తుందన్నారు. ఇది తెలుసు కోకుండా వైసీపీ నాయకులు పథకం ఆగిపోయిందని అసత్య ఆరోపణ చేయడం సిగ్గు చేటన్నారు. ఎమ్మిగనూరులో నూతనంగా ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి వంద పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయించి, క్రిటికల్ కేర్ సెంటర్ ఏర్పాటు చేయటకు మంత్రి సత్య కుమారును కలవడం కూడా జరిగిందన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగర ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను త్వరితగతిన పరిష్క రించేందుకు నిరంతర కృషి చేస్తున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. మంగళవారం ఆయన అశోక్ నగర్, ఆనంద్ థియేటర్ సమీపంలోని శ్రీ బసవ సర్కిల్, గడియారం ఆసుపత్రి, అమీర్ హైదర్ నగర్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. హంద్రీ నదిలో జరుగుతున్న ముళ్ళ పొదల తొలగింపు పనులను కమిషనర్ పరిశీలించారు. ఆనంద్ థియేటర్ సమీపంలో కిసాన్ ఘాట్ వెళ్ళు మార్గాన కూడలి ఏర్పాటుకు, గడియారం ఆసుపత్రి ఆధునికీకరణ పనులను చేపట్టడానికి ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అక్కడే జరుగు తున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు. రాజ్‌విహార్ సమీపంలో హంద్రీ నదిలో జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులను వేగవంతం చేయాలని కమిషనర్ సూచించారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ గంగాధర్, పారిశుధ్య తనిఖీదారులు వలి, మునిస్వామి, లోకేష్, షాకీర్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను తనిఖీ చేసిన అధికారులు

విశాలాంధ్ర - పెద్ద కడబూరు: మండల పరిధిలోని హనుమా పురం గ్రామంలో మూడు వర్క్ సైట్లను జిల్లా ఉపాధి హామీ పథకం సంచాలకులు వెంకట రమణయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండు ఫారం పాండ్ పనులు, కెనాల్ పనులు పరిశీలించారు. అనంతరం కూలీలతో మాట్లా డారు. ఫారం పాండ్ పని ప్రతి చిన్న, సన్నకారు రైతులందరూ చేయిం చుకోవాలని సూచించారు. హార్టికల్చర్ ద్వారా రైతులు లబ్ధి పొందాలని కూలీలకు అవగాహన కల్పించారు. కూలీలకు పని ప్రదేశంలో వస తులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి లోకేశ్వర్, ప్లాంటేషన్ మేనేజర్ నందకిశోర్, ఏపీవో చంద్రశేఖర్, ఈసి ఖాదర్ బాష, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రానికి డాక్టర్ నియామకం

విశాలాంధ్ర - రుద్రవరం: ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టర్‌గా ఉన్నతాధికారులు శ్రీజా రెడ్డిని నియ మించారు. గత రెండు నెలల కిందట ఇక్కడ డాక్టర్‌గా విధులు నిర్వ హిస్తున్న గాయత్రి ఉన్నత చదువుల నిమిత్తం వెళ్లారు. దీంతో ఇక్కడే విధులు నిర్వహిస్తున్న మరో డాక్టర్ అమర్నాథ్ రెడ్డి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి, ఆరోగ్య కేంద్రాలకు నూతన డాక్టర్ల నియామకం చేపట్టారు. ఇందులో భాగంగా డాక్టర్ శ్రీజా రెడ్డిని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో బాధ్యతలు చేపట్టారు.